తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం వారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
16 అక్టోబర్ 2025
సంపుటి 58
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
16 అక్టోబర్ 2025
సంపుటి 58
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

- ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో కీలకోపన్యాసం చేయనున్న మంత్రి
- దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు
- ఆహ్వానించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ

☞ 2

## జూబ్లీహిల్స్ బరిలో
# హోరాహోరీ..

- మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు తప్పనిసరి అయిన ఉపఎన్నిక
- గెలుపోటములను శాసించనున్న 2 లక్షల బీసీ, 96 వేల ముస్లిం ఓట్లు
- కీలక ఓటు బ్యాంకును ఆకట్టుకోవడంపైనే ప్రధాన పార్టీల దృష్టి

### అందరి కళ్లూ ఆ రెండు వర్గాలపైనే..




తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల భవితవ్యాన్ని బీసీ, ముస్లిం ఓటర్లే నిర్దేశించనుండటంతో, వారిని ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. దీంతో నియోజకవర్గంలో ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి ఆయన సతీమణి మాగంటి సునీత పోటీలో ఉండగా, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ బరిలోకి దిగారు. భారతీయ జనతా పార్టీ ఇంకా తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు రెహమత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ వంటి డివిజన్లలో ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటింటి ప్రచారం చేస్తూ దూసుకెళ్తున్నారు. తాము గతంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ...

☞ 2

## రాహుల్ గాంధీ జూబ్లీహిల్స్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు : హరీశ్ రావు



- బీహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ గగ్గోలు పెడుతున్నారని విమర్శ
- మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడారని ఆగ్రహం
- తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఏం చేశాయో చెప్పాలని నిలదీత

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓట్లు చోరీ జరిగిందని ఆరోపిస్తున్న రాహుల్ గాంధీ, తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్లు చోరీపై ఎందుకు మాట్లాడట లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, మాగంటి సునీతను గెలిపించాలని, ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారని, ఆడబిడ్డలను అవమానించే విధంగా మంత్రులు మాట్లాడటం...

2



ఐరాస మానవ హక్కుల మండలికి
## ఏడోసారి ఎన్నికైన భారత్
### ఏకగ్రీవంగా విజయం!

- ఏకగ్రీవంగా సభ్యత్వాన్ని కైవసం చేసుకున్న ఇండియా
- 2026 - 28 కాలానికి కొనసాగనున్న సభ్యత్వం
- భారత నిబద్ధతకు ఇది నిదర్శనమన్న శాశ్వత ప్రతినిధి

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : అంతర్జాతీయ వేదికపై భారత్ మరో కీలక దౌత్య విజయాన్ని సొంతం చేసుకుంది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి సభ్య దేశంగా ఏడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైంది. 2026 - 28 కాలానికి గాను ఈ పదవిలో భారత్ కొనసాగనుంది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ చారిత్రక విజయంపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి హరీశ్ పి. హర్షం వ్యక్తం చేశారు. "మానవ హక్కులు,

మిగతా 3 లో..

## పండగ ఆఫర్లతో సైబర్ వల..

### ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక..!

- పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక
- నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు
- గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

**మోసగాళ్లు అనుసరిస్తున్న విధానం**

సైబర్ నేరగాళ్లు పండగ వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, బహుమతులపై..

మిగతా 2 లో..

## ఈపీఎఫ్ఓ కొత్త నిబంధనలు..

- సామాన్యుడు ఎలా బతకాలంటూ విపక్షాల ఆగ్రహం

- ఈపీఎఫ్ఓ నిబంధనలు క్రూరమైనవిగా అభివర్ణించిన ఎంపీ మాణికం ఠాగూర్
- ఉద్యోగం కోల్పోయిన వారు బిల్లులు, ఈఎంఐలు ఎలా చెల్లించాలని టీఎంసీ ఎంపీ ప్రశ్న
- సరళతరం పేరుతో కష్టపడి సంపాదించిన సొమ్ము దోచుకుంటన్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి విమర్శ

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : ఈపీఎఫ్ఓకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముందస్తు ఉపసంహరణలకు సంబంధించిన గడువును 2 నెలల నుంచి 12 నెలలకు పెంచడం, ఈపీఎఫ్ఓ మొత్తం ఉపసంహరణకు వేచి ఉండే కాలాన్ని కూడా 2 నెలల నుంచి 36 నెలలకు సవరించడం, ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో 25 శాతం కనీస నిల్వలు ఉండాలన్న నిబంధన తీసుకురావడంపై ...

మిగతా 2 లో..

## డీజీపి శివధర్ రెడ్డిని కలిసిన బండి సుధాకర్ గౌడ్



హైదరాబాద్, అక్టోబర్ 15,తరంగాలు : తెలంగాణ రాష్ట్రనూతన డీజీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డీజీపీ శివధర్ రెడ్డిని టీపీపీసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపి కి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నామినేషన్ వేసిన మాగంటి సునీత..




- జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్
- దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో అనివార్యమైన ఉపఎన్నిక
- సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నం

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఈరోజు ఆమె షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి...

2

### కేసీఆర్ ఫొటో లేకుండానే...
## 33 జిల్లాల యాత్రకు కవిత

- తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం
- దీపావళి తర్వాత 33 జిల్లాల్లో పర్యటనకు ప్లాన్
- ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం



2

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో కీలకోపన్యాసం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సదస్సుగా పరిగణించబడుతుంది.

ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆయనను ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం విశేషం. ఈ సదస్సు ఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరగనుంది. గత రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తారు. అదే సమయంలో తెలంగాణలో ఈ రంగంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను గురించి ఆయన ప్రస్తావిస్తారు.

# రాహుల్ గాంధీ జూబ్లీహిల్స్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు : హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి..

దుర్మార్గమని అన్నారు. విజ్ఞత మరిచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఏం చేశాయో చెప్పాలని హరీశ్ రావు నిలదీశారు. రాహుల్ గాంధీ వచ్చి మొహబ్బత్ కీ దుకాణ్ అంటారని, కానీ హైడ్రా ఏమో హైదరాబాద్ నగరంలో పేదల ఇళ్లను కూల్చివేస్తుందని, ఇదేనా ఆయన చెప్పే మొహబ్బత్ కీ దుకాణ్ అని విమర్శించారు. పండుగ రోజు కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. సునీతను ఓడించాలని 20 వేల దొంగ ఓట్లు కూడగట్టుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, అప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడం కూడా కష్టమేనని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో నీటి దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.

# నామినేషన్ వేసిన మాగంటి సునీత..
## - వెంట కేటీఆర్, ముఖ్యనేతలు

మొదటిపేజీ తరువాయి..

తొలి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అత్యంత పట్టుదలగా ఉంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 24వ తేదీ వరకు గడువు విధించారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

# ఈపీఎఫ్ఓ కొత్త నిబంధనలు.. సామాన్యుడు ఎలా బతకాలంటూ విపక్షాల ఆగ్రహం




మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ కొత్త నిబంధనలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

ఈపీఎఫ్ఓ తీసుకువచ్చిన నిబంధనలు క్రూరమైనవని కాంగ్రెస్ సీనియర్ ఎంపీ మాణికం ఠాగూర్ అన్నారు. పెన్షనర్లు, ఉద్యోగం కోల్పోయిన వారికి తమ పొదుపు సొమ్ము అందకుండా చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగం కోల్పోయిన వారు పీఎఫ్ నిధి కోసం ఇప్పుడు ఏడాది పాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. ఇది సంస్కరణ కాదని, దోపిడీ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోదీ వెంటనే జోక్యం చేసుకుని సామాన్యుల జీవితాలతో ఆడుకుంటున్న మన్‌సుఖ్ మాండవీయను కట్టడి చేయాలని సూచించారు.

ఒక ఉద్యోగి ఏదైనా కారణంతో ఉద్యోగం కోల్పోతే అతను బిల్లులు, ఈఎంఐలు ఎలా చెల్లిస్తారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ప్రశ్నించారు. ఏడాది తర్వాత నిధిని తీసుకున్న 75 శాతం మాత్రమే ఉపసంహరించుకోగలడని, మిగిలిన 25 శాతం కోసం పదవీ విరమణ వరకు వేచి చూడాలని వ్యాఖ్యానించారు. తమ నిధులను తీసుకోకుండా చేస్తే మధ్య తరగతి వ్యక్తి మనుగడ ఎలా సాగిస్తారని ఆయన నిలదీశారు.

నిబంధనలు సరళీకరణ పేరుతో కష్టపడి సంపాదించిన సొమ్మును దోచుకుంటున్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి షమా మహ్మద్ విమర్శించారు. 25 శాతం కనీస నిల్వల నిబంధన పేరుతో పదవీ విరమణ వరకు ఉపసంహరించుకునే అవకాశం కల్పించకపోవడం సరికాదని ఆమె అన్నారు.

# పండగ ఆఫర్లతో సైబర్ వల..
## ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి..

నమ్మశక్యం కాని ఆఫర్లతో కూడిన లింకులను సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ లింక్‌లపై క్లిక్ చేయడం లేదా వారు పంపిన ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా బాధితుల ఫోన్లలోకి మాల్‌వేర్ ప్రవేశిస్తుంది. దీని సాయంతో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, ఓటీపీలను దొంగిలించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. కొందరు "దీపావళి గిఫ్ట్" వచ్చిందని నమ్మించి, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో చిన్న మొత్తంలో డబ్బులు కట్టించుకుని, ఆ తర్వాత పెద్ద మొత్తంలో దోచేస్తున్నారు.

**నగరంలో వెలుగుచూసిన మోసాలు**

**కేస్ స్టడీ 1:** సికింద్రాబాద్‌కు చెందిన 29 ఏళ్ల మహిళకు ఓ ప్రముఖ షాపింగ్ సైట్ ప్రతినిధులుగా నమ్మించి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. ఆమె గతంలో చేసిన కొనుగోలు వివరాలు చెప్పి, ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్‌కు ఎంపికయ్యారని తెలిపారు. రూ.5,000 విలువైన వస్తువు కొనుగోలు చేసి, ఆ మొత్తాన్ని నేరుగా ఓ బ్యాంక్ ఖాతాకు పంపాలని సూచించారు. ఆ తర్వాత గిఫ్ట్‌గా రానున్న ఐఫోన్ 13 కోసం జీఎస్టీ కింద రూ.9,840 చెల్లించాలని కోరారు. వారి మాటలు నమ్మిన ఆమె, పలు దఫాలుగా మొత్తం రూ.1,40,000 బదిలీ చేసి మోసపోయారు.

**కేస్ స్టడీ 2:** అజంపురాకు చెందిన 69 ఏళ్ల వృద్ధుడు ఓ ఆన్‌లైన్ యాప్ కస్టమర్ కేర్ కోసం గూగుల్‌లో వెతకగా, నకిలీ నంబర్ లభించింది. దానికి కాల్ చేయగా, అవతలి వ్యక్తి వాట్సాప్‌లో ఒక ఏపీకే ఫైల్ పంపి ఇన్‌స్టాల్ చేసుకోమని చెప్పాడు. అలా చేసిన వెంటనే, మోసగాళ్లు అతని కుటుంబ సభ్యుల ఫోన్లపై రిమోట్ యాక్సెస్ సంపాదించి, వారి బ్యాంకు ఖాతాల నుంచి రూ.1,02,194 విత్‌డ్రా చేశారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**

- గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దు, అనధికారిక ఏపీకే ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేయవద్దు.
- కేవలం విశ్వసనీయ, గుర్తింపు పొందిన ఈ-కామర్స్ వెబ్‌సైట్ల నుంచే కొనుగోళ్లు చేయాలి.
- అపరిచిత లింకులు, పోర్టళ్లలో మీ బ్యాంకింగ్, కార్డు వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ నమోదు చేయవద్దు.
- బహుమతులు, రివార్డులు, లక్కీ డ్రాల పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు.
- అన్ని ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఎనేబుల్ చేసుకోండి.

ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తక్షణమే స్పందిస్తే మోసపూరిత లావాదేవీలను నిలిపివేసి, నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ సూచించారు.

## కేసీఆర్ ఫొటో లేకుండానే...
# 33 జిల్లాల యాత్రకు కవిత

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో లేకుండానే రాష్ట్రవ్యాప్త యాత్రకు సిద్ధం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 'సామాజిక తెలంగాణ' లక్ష్యంగా, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి వెళ్లాలని ఆమె నిర్ణయించుకోవడం కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తుందన్న అంచనాలు వెలువడుతున్నాయి. దీపావళి పండుగ తర్వాత ఈ యాత్రను ప్రారంభించి, వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో పర్యటించాలని కవిత ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్ కూడా ఖరారైందని తెలుస్తోంది. తన యాత్ర వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆమె ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చేయనున్నారు. ఈ యాత్రలో భాగంగా కవిత రాష్ట్రంలోని మేధావులు, విద్యావంతులు, వివిధ వర్గాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. రాజకీయంగా భవిష్యత్తులో ఎలా ముందడుగు వేయాలనే అంశంపై వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నేతలపై ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో,



ఇప్పుడు చేపట్టబోయే ఈ యాత్రకు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజల నుంచి వచ్చే స్పందన, మద్దతును అంచనా వేసిన తర్వాత కవిత తన సొంత పార్టీని ప్రకటించే యోచనలో ఉన్నారని రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పుడు కేసీఆర్ ఫొటోను పక్కనపెట్టి యాత్ర చేయాలన్న నిర్ణయం ఈ వాదనలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మొత్తంగా, కవిత యాత్ర తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## శంషాబాద్‌లో అబార్షన్ వికటించి యువతి మృతి..
# హోంగార్డు నిర్వాకం..!

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : శంషాబాద్ మండలంలో అక్రమ గర్భస్రావం ఓ యువతి ప్రాణాలను బలిగొంది. ఓ హోంగార్డు తన ప్రియురాలికి గర్భస్రావం చేయించేందుకు ప్రయత్నించగా, వైద్యం వికటించి ఆమె మృతిచెందిన విషాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

వివరాల్లోకి వెళితే... శంషాబాద్ పోలీస్ క్లూస్ టీంలో హోంగార్డుగా పనిచేస్తున్న మధుసూదన్, షాద్‌నగర్ పరిధిలోని రాయికల్ గ్రామానికి చెందిన యువతితో ప్రేమ వ్యవహారం నడిపాడు. ఈ క్రమంలో యువతి గర్భం దాల్చింది. విషయం బయటకు రాకుండా గర్భస్రావం చేయించాలని మధుసూదన్ నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం పాలమాకుల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యురాలు పద్మజను సంప్రదించాడు. ఆమె అబార్షన్ చేసేందుకు అంగీకరించింది.

అయితే, పద్మజ గర్భస్రావం చేస్తున్న సమయంలో వైద్యం వికటించడంతో యువతి పరిస్థితి విషమంగా మారింది. దీంతో ఆందోళనకు గురైన వారు, మెరుగైన చికిత్స కోసం ఆమెను నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. కానీ, మార్గమధ్యంలోనే యువతి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఆర్ఎంపీ పద్మజ పరారీలో ఉందని, ఆమెపై గతంలో కూడా పలు కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. తమ కుమార్తె మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, మృతురాలి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు హోంగార్డు మధుసూదన్‌ను విచారిస్తూ, పరారీలో ఉన్న పద్మజ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.








# అధ్వానంగా పారిశుధ్యం

- రోడ్లపై వెదజల్లుతున్న దుర్గంధం
- పట్టించుకోని అధికారులు



రఘునాథపల్లి, అక్టోబర్ 15, తరంగాలు : గ్రామ పంచాయతీలో పారిశుధ్యం కరువైంది. కొన్ని నెలలుగా డ్రైనేజీ క్లీన్ చేయకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతుంది. ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా రఘునాథపల్లిలో అధికారుల పనితీరు కనిపిస్తుంది. ఫలితంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్లపై మురుగునీరు పారడంతో రోగాలను వెదజల్లుతున్నాయి. పంచాయతీలో పెద్ద ఎత్తున పరిశుద్ధ కార్మికులు ఉన్నప్పటికీ ఈ మోరిని పట్టించుకున్న దాఖలాలు లేవు, కేవలం ప్రధాన వీధుల పైన మాత్రమే దృష్టి మళ్లించిన పారిశుధ్య కార్మికులు,పంచాయతీ అధికారులు గ్రామంలోని పలు వాడల్లో దృష్టి సారించకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. పంచాయతీలోని నాలుగో వార్డులో గత కొంతకాలంగా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే ప్రజలు దవఖాన బాట పట్టాల్సిందే. దీనికి తోడు ఇటీవల ఓ కాంట్రాక్టర్ నిర్మించిన డ్రైనేజీ కూలిపోవడంతో కూడా మరి కొంత ఇబ్బంది కలుగుతుంది. ప్రభుత్వం పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి రోగాలు ప్రబలకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఆ దిశగా కృషి చేయకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు తక్షణమే దృష్టి సారించి డ్రైనేజీలను క్లీన్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే మురళి నాయక్

- నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్





వరంగల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,(తరంగాలు) : భారతదేశ చరిత్రలో ఒక మహోన్నతమైన రోజు ఈ రోజు 1956 అక్టోబర్ 14న భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి నా ఆధునిక భారతదేశం యొక్క అత్యున్నత మేధావులలో ఒకరైన భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాగపూర్ దీక్ష భూమి లో సాంప్రదాయ వేడుక తర్వాత తన అనుచరులతో కలిసి సుమారు ఆరు లక్షల మందితో బౌద్ధమతం స్వీకరించారు. అంత ఘనమైన చరిత్ర ఈనాటి వరకు ఏ ఒక్కరు కూడా చేయలేదు చెయ్యబోరు కూడా ఒక మహాసంగ్రామంలా ప్రజలు ప్రజలందరూ బాబాసాహెబ్ ను అనుసరించి బౌద్ధమతం స్వీకరించారు.అంత గొప్ప పండగ రోజును మంగళవారం రోజు కరీమాబాద్ అంబేద్కర్ భవన్ ముందు భారతీయ బౌద్ధమసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ ఆధ్వర్యంలో ధర్మదీక్ష వేడుకలను జరుపుకున్నారు. మనిషి తన అభిప్రాయాలను అలవాట్లను ఆలోచనలను సాంప్రదాయాలను ఆచారాలను అంత సులువుగా మార్చుకోలేడు మార్పుకు సిద్ధపడ్డాడు అంటే ఎంతో అవసరం వీధినా దాగున్నాయని అర్థం ఒక రోజు ఒక సంవత్సరం కాదు వీళ్లు వీలుగా వివక్షతలకు దాడులకు దాస్టికానికి దోపిడికి గురవుతూ ఉంటే వీటన్నిటికీ ఒక మతం కారణం అయితే మార్పు తప్పనిసరి ఆ మార్పు కూడా విప్లవం మాదిరిగా యుద్ధం లాగా తిరుగుబాటు బాటలు ఉంటే దాన్నే చక్ర ప్రవర్తన అంటారు అదే రోజు ప్రపంచ చరిత్రలో అన్ని రకాల విప్లవాలు తిరుగుబాటులకు తలకట్టుగా దేశంలో పీడితులు తలెత్తుకునేలా చేసిన గొప్ప పండుగ రోజు. 1956 భారతదేశం జనాభా సుమారు 35 కోట్లు బాబాసాహెబ్ బౌద్ధం స్వీకరించిన మంగళవారం రోజు తనతో పాటు ఐదు లక్షల మంది స్వేచ్ఛ సమానత్వం కోసం బౌద్ధం స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో పవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం,కడారి కుమార్, రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి జిల్లా అధ్యక్షులు తరాల రాజమణి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జక్కుల రాజు, తరాల రవితేజ,బొమ్మల రాంప్రసాద్,నీలం స్వామి, ఒగ్గుల నరేందర,ఎరుకల కళావతి,నీలం శ్యాం,గాలి రాజు,రామిల్ల దేవేందర్, ఒంటెల సురేష్,నీలం దామోదర్,గుజ్జ చిన్న సిద్ధార్థ రవి సుమారు 50 మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా దుర్గాబాయి 26వ వర్ధంతి, అబ్దుల్ కలాం 94వ జయంతి

## - నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు



మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్15, తరంగాలు : స్వాతంత్ర్య సమరయోధులు దుర్గాబాయి 26వ వర్ధంతి, మరియు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని స్థానిక గాదె రుక్మా రెడ్డి హై స్కూల్ మానుకోట లో నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ దుర్గాబాయి స్వాతంత్ర్య సమరయోధుడు భగవతి చరణ్ వోహ్రా సతీమణి మరియు హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యురాలిగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎనలేని కృషి చేశారని, ముఖ్యంగా భగత్ సింగ్ ని బ్రిటిష్ వాళ్ల కంటపడకుండా లాహోర్ నుంచి బెంగాల్ వరకు రైలులో తీసుకెళ్లిందని, తన భర్త భగవతి చరణ్ వోహ్రా హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ కు అవసరమైన మందు గుండ్లు తయారు చేస్తున్న సందర్భంలో పొరపాటున బాంబు పేలి చనిపోయారు అయినప్పటికీ ఆమె వెనకడుగు వేయకుండా స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వాడికి ఎదురు నిలిచింది. అదేవిధంగా దేశం గర్వించదగ్గ వ్యక్తి భారతరత్న 11వ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని చెబుతు మీ కలలు మీ ఆలోచనలని మలుస్తాయి, మీ ఆలోచనలు మీ పనులను మలుస్తాయి, మీ పనులు మీ భవిష్యత్తును నిర్మిస్తాయి. మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులచే ఈ విధంగా ప్రతిజ్ఞ చేయించాడు. ఓ భారతీయుడా అపర మేధావుడా నీవు కలలను కనమన్నావు ఆ కలలను నిజం చేసుకోమన్నావు. దేశానికి రక్షణ వ్యవస్థను అందించి మిస్సైల్ మ్యాన్ అయ్యావు, భారత రత్నను పొందినావు దేశ ప్రథమ పౌరుడిగా మీ సేవలు అమోఘం.వేము ఈ దేశ చిన్నారులం నీ స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేస్తున్నాం. నేను నిజాయితీగా జీవిస్తాను నేను క్రమశిక్షణతో మెలుగుతాను నేను ధైర్యంతో ముందడుగు వేస్తాను. నేను నా కలలలో నా భవిష్యత్తును నిర్మిస్తాను.. నా దేశానికి గౌరవం తెచ్చే విధంగా జీవిస్తాను.నా చేతుల్లో నా దేశ భవిష్యత్తు ఉంది.మేము చిన్నచిన్న కలలను కాదు పెద్దపెద్ద కలలను కంటాము..ఆ పెద్దపెద్ద కలలను సాకారం చేసుకుంటాం.. మేము కలాం శిష్యులమని సగౌరవంగా చెప్పుకుంటాం..ఈ విధంగా పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో నేతాజీ సేవాసమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కుర్యావుల గంగాధర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐరాస మానవ హక్కుల మండలికి ఏడోసారి ఎన్నికైన భారత్..

## ఏకగ్రీవంగా విజయం!



మొదటి పేజీ తరువాయి.. ప్రాథమిక స్వేచ్ఛల పరిరక్షణలో భారత్‌కు ఉన్న అచంచలమైన నిబద్ధతకు ఈ ఎన్నిక ఒక ప్రతీక" అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా మద్దతు పలకడం ద్వారా భారత్‌పై ఉంచిన నమ్మకాన్ని ఇది తెలియజేస్తోందని అన్నారు. ఈ ఎన్నికల్లో మద్దతు తెలిపిన అన్ని సభ్య దేశాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ పదవీ కాలంలో మానవ హక్కుల పరిరక్షణ లక్ష్యాన్ని మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లడానికి భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ప్రోత్సాహం, పరిరక్షణతో పాటు, వాటి ఉల్లంఘనలపై సమీక్ష జరపడంలో మానవ హక్కుల మండలి అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విజయంతో అంతర్జాతీయ స్థాయిలో భారత్ తన నాయకత్వ పటిమను మరోసారి చాటుకుంది.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 15, తరంగాలు : కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ ఆఫ్ఇండియాగా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. డాక్టర్ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ. సాధారణ కుటుంబంలో పుట్టి, కఠిన శ్రమతో దేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించారు. విద్యార్థులు ఆయనలా పెద్ద కలలు కనాలి, వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయాలి. కలాం చెప్పిన కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయండి. అనే వాక్యాన్ని జీవితమంతా మంత్రంలా మార్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతులకుటుంబాలకు 30000 రూపాయల ఆర్థిక సాయం చేసిన యువ నాయకుడు జెనిగల మహేష్ యాదవ్





అక్టోబర్ 15 తరంగాలు ప్రతినిధి : కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం 5 మంది అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా బైకు ప్రమాదంలో ఓ వ్యక్తి కింద పడి గాయాలవడం తో ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహేష్ యాదవ్ చనిపోయిన బుడ్డమ్మ , రాజు, పున్నమ్మ ,నరసింహ లకు అదేవిధంగా బైకు యాక్సిడెంట్ ప్రమాద వశాత్తు కిందపడ్డ యాదయ్య లకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలను పరామర్శించి మొత్తం 6 కుటుంబాలకు 30000 ఆర్థిక సాయం చేస్తూ ఎవరు అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని ఎలాంటి ఇబ్బంది వచ్చిన నాకు తెలియజేయాలని మీ కుటుంబాలకు అండగావుంటా అని భరోసా ఇచ్చారు. నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ శ్రీను నాయక్. చంటి. బిక్షపతి. నవీన్. సాదిక్. రాజేష్. లక్ష్మణ్. మధు. మహేష్. రాకేష్. వినోద్. రమేష్. శ్రీకాంత్. శ్రీధర్. వంశీ. శేఖర్. గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన జిల్లా యూత్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 15,తరంగాలు : నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు దొంతి కాంతమ్మ ఇటీవల మరణించిన నేపద్యంలో బుధవారం హన్మకొండ లోని పిజెఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ స్వాగతం పలికారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాంసం పై అవగాహన



నల్గొండ పట్టణం, అక్టోబర్ 15, తరంగాలు: నల్లగొండ పట్టణంలోని చైతన్యపురి సెక్టార్ నీలగిరి కాలని సెంటర్ లో గర్భిణీలు పాలిచ్చే తల్లులు మరియు శిశువుల పోషణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐసిడిసి సూపర్వైజర్ వినోదకుమారి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు పోషణ మరియు పోషకాహార ప్రాముఖ్యత పై వివరించడం జరిగింది. చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు వాటి విలువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్త్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు. .

## మంత్రి వివేక్ వెంకటస్వామికి స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె దిలీప్ రాజ్



హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 15, తరంగాలు : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి స్మారక కార్యక్రమం హనుమకొండలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి హన్మకొండ కు విచ్చేసిన సందర్బంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఇంటికి వెళ్లారు. ఈ సందర్బంగా మంత్రి వివేక్ వెంకటస్వామిని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె దిలీప్ రాజ్ మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. వీరితో పాటు హనుమకొండ



కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్రావ్ నరసింహారెడ్డి, హరీష్ రెడ్డి,రుగ్వేద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **ధాన్యం కొనుగోళ్ళపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు**







వరంగల్ ప్రతినిధి, 15 అక్టోబర్, తరంగాలు: ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 3.15 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. జిల్లాలో 258 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు.కాగా, జిల్లాకు 1200 అదనపు టార్పాలిన్లు కేటాయించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున,148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని,ముఖ్యంగా గన్నీ బ్యాగులు,తూకం యంత్రాలు, టార్పాలిన్లు,తేమ కొలిచే యంత్రాలు,గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని,తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు.ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంటదివెంట ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు.ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్ర-స్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ, ఇంచార్జి డీఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కిష్టయ్య,జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- **వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్..**






మహబూబాబాద్, ప్రతినిధి, తరంగాలు: ఖరీఫ్ 2025-26, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లు,రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, డిఆర్డీఏ, మెప్మా, గిరిజనశాఖ సంబధిత అధికారులతో కలిసి రాష్ట్ర పౌర సరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామాక్రిష్ణరావు,లు హైద్రాబాద్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయాలని తగు సూచనలు సలహాలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్,డిఆర్డిఓ పిడి మధుసూదనరాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరా శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై క్రిష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ విజయ, గిరిజన కార్పొరేషన్ అధికారి దేవ్, ఆర్టీవో జైపాల్ రెడ్డి, ఎల్డిఎం యాదగిరి, సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ సిబ్బంది శిక్షణ తరగతులు రవాణా, గన్ని సంచులు, తార్పాలిన్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమావేశం నిర్వహించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ఐకెపి 59, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ,168, గిరిజన కార్పొరేషన్ 13, మెప్మా 2, మొత్తం కలిపి (242) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి ధాన్యమును సేకరించుటకు పక్కా ప్రణాళికతో, పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, లీగల్ మెట్రోలజీ, మార్కెటింగ్, లీడ్ బ్యాంక్, రెవెన్యూ, పోలీస్, తదితర అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయపరిచి ధాన్యం కొనుగోలను విజయవంతంగా నిర్వహించాలని, రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల వద్ద రైతుల కోసం త్రాగునీరు, వైద్య క్యాంపులు, తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

# తిలాపాపం తలా పిడికెడు...!!

- కూసుమంచి మండలంలో..
  ఉపాధి హామీలో తవ్విన కొద్దీ అక్రమాలు..
- ప్రతి గ్రామసభలో విస్తుపోయే నిజాలు..
- ఏపీవో నిర్లక్ష్యం గ్రామసభల్లో తేటతెల్లం.
- టీఏ, మేట్ కనుసన్నల్లో హాజరు నమోదు..
- పంచాయతీ కార్యదర్శి వత్తాసు...!
- పని చేసిన నాటికి విధుల్లో చేరని కార్యదర్శి..
- పని జరిగినప్పుడు నేను ఉన్నానంటున్న వైనం
- కొత్తూరు గ్రామసభలో బయటపడ్డ నిజం.



పాలేరు ఆర్సీ, 15 అక్టోబర్, తరంగాలు ఉపాధి హామీలో కిందిస్థాయి సిబ్బందినుంచి ఏపీవో స్థాయి అధికారి వరకు మండలంలోని ప్రతిగ్రామంలో తవ్విన కొద్దీ అక్రమాల ఊట తన్నుకుని వస్తుంది. తాజాగా మండలంలోని కొత్తూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో బహిర్గతం అయింది. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో మేట్ పనుల నిర్వహణ చేపట్టగా, టెక్నికల్ అసిస్టెంట్ గానీ, ఏపీవో గానీ పర్యవేక్షించకపోవడంతో మస్టర్లన్నీ తప్పుల తడకలుగా జరిగినవి. సామాజిక తనిఖీలో తనిఖీ సభ్యులు గుర్తించారు. గుర్తించిన అంశాలను గ్రామసభలో చర్చించేటప్పుడు నీళ్లు నమలడం అధికారుల వంతైంది.

**పంచాయతీ కార్యదర్శి అత్యుత్సాహం..**

గ్రామంలో ఉపాధి హామీ పనులు జరిగింది మే నెల 2024లో అయితే..ప్రస్తుతం పనిచేస్తున్న కార్యదర్శి విధులలో జాయిన్ అయిందేమో జులై 17వ తేది 2024వ సంవత్సరం..మే నెలలో జరిగిన పని మస్టర్ విషయంలో తనిఖీ సిబ్బంది కూలీల సంఖ్య ఎక్కువగా నమోదు చేయగా ఎందుకు ఇలా జరిగిందని ప్రశ్నించగా...పంచాయతీ కార్యదర్శి తాను స్వయంగా పని చేసిన కూలీలను చూశానని, పనికి హాజరైన కూలీలు, మస్టర్లలో సంతకాలు పెట్టిన కూలీలు అంతా నిజమేనని వాదన వేసుకోవడం చూస్తే గ్రామసభకు హాజరైన గ్రామస్తులంతా విస్తుపోయారు. పని జరిగిందెప్పుడు...? కార్యదర్శి గ్రామానికి వచ్చిందెప్పుడు... పనికి, కార్యదర్శికి సంబంధంలేని విషయంలో కార్యదర్శి తాను స్వయంగా పనిచేస్తుండగా మస్టర్లో ఉన్న కూలీలందరినీ నేను చూశాను...అని రాసి ఇవ్వడం ఎంతవరకు సమంజసమో అధికారులే ఏంతేలుస్తారో చూడాలి..

**కూలీల ఫొటోలతోనే హాజరు నమోదు ఏమైంది..?**

కూలీలు ఎంతమంది హాజరైనారో వారందరినీ ఫొటో తీసుకుంటే ఫొటోలో ఎంతమంది ఉంటారో వారికే హాజరు వేస్తాం. అని గతంలో ప్రకటించిన ఏపీవో, మరి కొత్తూరు గ్రామంలో మనుషులు లేకుండానే హాజరు మస్టర్లలో నమోదు కావడంపై సమాధానం చెప్పాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత మండల ఎంపీడీవో, ఏపీవోల తీరుపై విచారణ చేయించి, నిజానిజాలు తేల్చి అక్రమాలు నిర్ధారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటున్నారు.

**ఏపీవో పట్టించుకోకనే అక్రమాలు...**

మండలంలో ఉపాధి హామీ పనులు పర్యవేక్షించాల్సిన ఏపీవో అప్పారావు ఆఫీసుకే పరిమితం కావడం, అసలు ఫీల్డ్ పరిశీలన చేయకుండా చుక్కతెగిపడిట్లు మండలకేంద్రానికి ఆనుకుని ఉన్న గ్రామాలలో ఫొటోల కోసం హాజరు కావడంతోనే అక్రమాలకు అంతులేకుండా పోయిందని, టెక్నికల్ అసిస్టెంట్లు అన్నిరకాలుగా సహకారం అందించడంతోనే మండలంలో ఉపాధి హామీ అభాసుపాలవుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పరామర్శ

- సీఎం రేవంత్ రెడ్డితో కలసి కాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి







హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 15,తరంగాలు : నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పరామర్శించారు. హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ దశదిన కర్మకు హాజరయ్యారు. ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ముందుగా హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపీ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కె.ఆర్.నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, యశాశ్విని రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, రఘువీరరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, పెరుమాండ్ల రామకృష్ణ,పలువురు నేతలు పాల్గొన్నారు.

## డీసీసీ జనగామ జిల్లా అధ్యక్ష పదవికి అన్నం బ్రమ్మరెడ్డి దరఖాస్తు

- జిల్లా రైతు సమన్వయ సభ్యుడిగా పనిచేసిన అనుభవం
- స్టేషన్ ఘన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్గా సుపరిచితుడు



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 15, (తరంగాలు) : మండలంలోని జీ తమ్మడపల్లి గ్రాలమానికి చెందిన స్టేషన్ఘన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి జనగామ జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. ఏ పార్టీలో ఉన్న పార్టీ పట్ల అత్యంత నిష్ఠ అంకితం భావంతో కార్యకర్తలకు అండగా నిలిచి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని తన సొంత గ్రామంలో ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే మట్టెలు సహాయం చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. జనగామ జిల్లా రాజకీయాల్లో సుపరిచితుడైన బ్రహ్మారెడ్డి గతంలో జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులుగా స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా అనుభవం. గత పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య గెలుపులో కీలకపాత్ర పోషించారు. జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి స్థానంలో పలువురు ఆశావాహులో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రజల్లో ప్రగడమైన విశ్వాసం కార్యకర్తలకు బలమైన మద్దతు నిరంతరం సేవా దృక్పథంతో అన్నం బ్రహ్మారెడ్డి పేరు ముందు వరుసలో నిలవనుంది.పదివి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సహాయం చేసుకుంటూ ఆయన క్రమశిక్షణ ప్రజలలో సాహిత్యం వాటికి కొత్త ఉత్సాహాన్ని అవకాశాలు కీలక అంశాలుగా భావిస్తున్నారు.పార్టీలో యవ న్యాయకత్వాన్ని ప్రోత్సహించే ప్రముఖ నాయకత్వాన్ని ప్రోత్సహించడాలని లక్ష్యం తోడు ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో అన్నం బ్రహ్మారెడ్డి ఆదర్శవంతమైన నాయకుడిగా ఉంటాడని పలువురు భావిస్తున్నారు. జనగామ జిల్లా రాజకీయాల్లో అనుభవజ్ఞులన ఆయన పార్టీ పట్ల అచలమైన కట్టుబాట్లు ప్రజల మధ్య బలమైన పట్టుతో జిల్లా నాయకత్వానికి సరైన అభ్యర్థిగా నిలుస్తారు. జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యవతకు స్ఫూర్తిగా నిలిచేందుకు ప్రజలకు చేరువుగా ఉంటూ పార్టీ లక్ష్యాలను సాధించేందుకు అన్నం బ్రహ్మారెడ్డి నాయకత్వం మరింత శక్తివంతంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పరిణామం జనగామ జిల్లా రాజకీయాల్లో కొత్త అధ్యయనానికి నాంది పలికే అవకాశం ఉందని అంటున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 15, తరంగాలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అందుకే ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ కి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.హనుమకొండ రాంనగర్ లోని ఆయన స్వగృహంలో బుధవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీనేత టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ ప్రెసిడెంట్ భూక్య సాంబయ్య నాయక్, 55వ డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అప్పారావు, వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ పి ఆర్ డి జాతీయ సదస్సును జయప్రదం చేయండి

- వికలాంగులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి
- ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 15 : ఈనెల 25, 26 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే జాతీయ సదస్సుకు మన జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో నిర్వహించిన ఎన్ పి ఆర్ డి గ్రామ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఈ జిల్లాలో చదువుకుందామంటె (21) రకాల వైకల్యం ఉన్న మండల కేంద్రాల్లో చదువుకుందామంటే స్కూల్ లేకపోవడం వల్ల వికలాంగులు ఇబ్బంది పడుతున్నారు. అందుకోసం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో గవర్నమెంట్ ఆధ్వర్యంలో అన్ని రకాల వైకల్యం వాళ్లకు చదువుకోవడానికి స్కూల్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా వికలాంగుల కుటుంబాల పిల్లలకు చదువుకు సంబంధించిన అన్ని రకాల బాధ్యత ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పెద్ద ప్రైవేటు హాస్పిటల్లో వికలాంగులకు ఉచితంగానే గవర్నమెంట్ ద్వారా వైద్యం ఏర్పాటు చేయాలని అన్ని రకాల వైద్యం కల్పించాలని, ఎందుకంటే వికలాంగులు చాలా మంది అనారోగ్యం కారణం వల్ల కిడ్నీల బారిన పడి గుండె జబ్బులతో హాస్పటల్లో చూపెట్టుకోలేక వికలాంగులు చాలామంది చనిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు చిన్నచిన్న వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకు ద్వారా ఇలాంటి షరతులు లేకుండా 100% సబ్సిడీతో రూ. 10 లక్షల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రూ. 6 వేలు పెన్షన్ తో పాటు స్థానిక సంస్థల్లో నామిటెడ్ పోస్టులు అమలు చేయాలని, వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, వికలాంగుల కుటుంబాలకు 300 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని వికలాంగులకు అంథోదయ రేషన్ కార్డు 35 కిలో బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల అధ్యక్షులు పిట్టల శ్యాంసుందర్, గ్రామ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చెరుపెల్లి వెంకటేశం, కుక్కల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి జోకు వెంకటేశం , సహాయక కార్యదర్శి చెన్నోజు బ్రహ్మాచారి, సహాయక కార్యదర్శులు కుకుడాల భానుమతి, కోశాధికారి కానుగుల్లా వెంకటేశం, సభ్యులు జోకు జంగయ్య, మట్టిపెలి కవిత, కాట్రు సుబ్బారావు, చుక్క మారయ్య, జోకు శంకరయ్య, కొంగరి సత్తయ్య, ఎన్ పి ఆర్ డి గ్రామ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్ పి ఆర్ డి జాతీయ సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది.


MOVIES TIME

గురువారం 16, అక్టోబర్ 2025

తరంగాలు
Tharangalu Daily News Paper

# నాగార్జున, ఐశ్వర్య బాటలోనే హృతిక్..

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తన వ్యక్తిగత హక్కుల పరిరక్షణ కోసం న్యాయపోరాటానికి దిగారు. తన పేరు, గొంతు, ఫొటోలను కొందరు వ్యక్తులు, సంస్థలు అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపిస్తూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన ప్రమేయం లేకుండా జరుగుతున్న ఈ తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టనుంది. తన ఇమేజ్‌ను దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హృతిక్ విజ్ఞప్తి చేశారు. తనకు తెలిసిన, తెలియని పలువురి పేర్లను కూడా ఈ పిటిషన్‌లో చేర్చినట్లు సమాచారం. సెలబ్రిటీలు తమ ఇమేజ్‌ను, వ్యక్తిగత హక్కులను కాపాడుకోవడం కోసం కోర్టులను ఆశ్రయించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో టాలీవుడ్ సీనియర్ నటుడు అక్కినేని నాగార్జునతో పాటు, బాలీవుడ్ ప్రముఖులు ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ కూడా ఇదే విధంగా పిటిషన్లు దాఖలు చేశారు. తమ పేరు, ఫొటోలు, వాయిస్‌ను అనధికారికంగా వాడకుండా వారు కోర్టు నుంచి ఉత్తర్వులు పొందారు. అదేవిధంగా, తన గొంతును ఏఐ (%ూ×%) టెక్నాలజీతో అనుకరిస్తున్నారని ప్రముఖ గాయకుడు కుమార్ సాను, తన హక్కులకు భంగం కలుగుతోందని నటుడు సునీల్ శెట్టి కూడా వేర్వేరుగా న్యాయస్థానాలను ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇప్పుడు



హృతిక్ రోషన్ కూడా వీరి బాటలోనే నడవడంతో సెలబ్రిటీల వ్యక్తిగత హక్కుల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# మేనల్లుడు సాయి దుర్గా తేజ్ బర్త్‌డే

## - మామ పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్



టాలీవుడ్ యువ కథానాయకుడు, మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఓ అభినందన సందేశాన్ని పోస్ట్ చేశారు. మేనల్లుడిపై ప్రశంసలు కురిపిస్తూ, ఆయన వ్యక్తిత్వాన్ని, పని పట్ల అంకితభావాన్ని కొనియాడారు. "యువ కథానాయకుడు సాయి దుర్గా తేజ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అంటూ పవన్ తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'కష్టే ఫలి' అనే మాటను సాయి తేజ్ చిత్తశుద్ధితో ఆచరిస్తాడని, చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన మొదటి రోజు నుంచి నేటి వరకు అదే తపనతో పనిచేస్తున్నాడని ప్రశంసించారు. నటుడిగానే కాకుండా సామాజిక స్పృహ కలిగిన బాధ్యతాయుతమైన పౌరుడిగా తేజ్‌ను ఆయన అభినందించారు. వర్తమాన అంశాలపై స్పందిస్తూ రహదారి భద్రత, సోషల్ మీడియాలో నెలకొన్న ప్రతికూల ధోరణులపై సాయి తేజ్ ప్రజలను చైతన్యపరచడం అభినందనీయమని పవన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కథానాయకుడిగా మరిన్ని గొప్ప విజయాలు అందుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తన సందేశాన్ని ముగించారు. పవన్ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# చార్మీతో రిలేషన్ షిప్ వార్తలపై క్లారిటీ ఇచ్చిన పూరి

టాలీవుడ్ డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, నటి-నిర్మాత ఛార్మీ కౌర్ మధ్య ఉన్న బంధంపై సోషల్ మీడియాలో ఎప్పటినుంచో వస్తున్న పుకార్లకు ఆయన మరోసారి తనదైన శైలిలో ముగింపు పలికే ప్రయత్నం చేశారు. తమ మధ్య ఉన్నది కేవలం స్నేహబంధమేనని, రొమాంటిక్ సంబంధం ఉందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ విషయంపై ఇటీవల స్పందించిన పూరీ జగన్నాథ్, "ఛార్మీ నాకు తన 13వ ఏట నుంచే తెలుసు. గత 20 సంవత్సరాలుగా మేమిద్దరం మంచి స్నేహితులుగా ఉన్నాం. కలిసి ఎన్నో సినిమాలకు పనిచేశాం. కానీ మా మధ్య ఎలాంటి రొమాంటిక్ వ్యవహారం లేదు" అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో యువత కారణంగానే ఇలాంటి పుకార్లు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పుకార్లు రావడానికి గల కారణాన్ని విశ్లేషిస్తూ, "ప్రస్తుతం ఛార్మీకి ఇంకా పెళ్లి కాలేదు, తను సింగిల్‌గా ఉంది కాబట్టే ఈ రూమర్లు ఇంత బలంగా వస్తున్నాయి. ఒకవేళ ఆమె వయసు 50 ఏళ్లు ఉండి, వేరొకరితో పెళ్లి జరిగి ఉంటే ఈ విషయం గురించి ఎవరూ పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఆమె ఒంటరిగా ఉండటమే ఇలాంటి వార్తలకు కారణమవుతోంది" అని పూరీ వివరించారు. తమ మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనని, అది ఎప్పటికీ శాశ్వతంగా ఉంటుందని ఆయన



తేల్చి చెప్పారు. ఈ వ్యాఖ్యలతో పూరీ తనకూ, ఛార్మీకి మధ్య ఉన్న బంధంపై వస్తున్న ఊహాగానాలకు మరోసారి చెక్ పెట్టారు.


# చిరంజీవి సినిమాలో బంపర్ ఆఫర్ కొట్టేసిన కేరళ బ్యూటీ



'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 5వ తేదీన పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ను ఎంపిక చేశారని సమాచారం. ఇప్పటికే ప్రభాస్ సరసన నటిస్తున్న మాళవిక, గతంలో 'తంగలాన్'లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా, 'మిరాయ్' చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీదున్నారు. ఇప్పటికే యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో 'విశ్వంభర' చిత్రాన్ని పూర్తి చేయగా, మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలుపెడుతుండటం ఆయన స్పీడ్‌కు అద్దం పడుతోంది.

# ఆడకపోయినా ఆ 3 సినిమాలంటేనే ఇష్టం : రవితేజ

రవితేజ .. ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా వచ్చి, అంచలంచెలుగా ఎదిగిన హీరో. తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్న స్టార్. అలాంటి రవితేజ తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'మాస్ జాతర' సిద్ధవ-ౌవుతోంది. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రవితేజ జోడీగా శ్రీలీలే సందడి చేయనుంది. 'ధమాకా' బ్లాక్ మాస్టర్ తరువాత ఇద్దరూ కలిసి చేసిన సినిమా ఇది. సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా, ఈ నెల 31వ తేదీన విడుదల కానుంది. ఈ ఈ సినిమా ప్రమోషన్స్ లో రవితేజ బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తన కెరియర్ గురించిన విషయాలను పంచుకున్నారు. " నేను యాక్టింగ్ వైపు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అర్హత లేని వాళ్లకి సిఫార్సులతో వేషాలు వెళ్లడం చూశాను. ఇలా అయితే కష్టమేనని అనుకుని, డైరెక్షన్ వైపు వెళ్లాను. హీరోను కావాలని ఎప్పుడూ అనుకోలేదు గానీ, ఎప్పటికైనా నటుడిగా మంచి గుర్తింపు పొందుతాననే నమ్మకం బలంగా ఉండేది" అని అన్నారు. " నేను చేసిన పాత్రలలో 'ఈగల్' సినిమాలోని పాత్ర నాకు చాలా ఇష్టం. కాకపోతే ఆ సినిమా సరిగ్గా ఆడలేదు. కాస్త తేలికపాటు స్క్రీన్ ప్లేతో చెప్పి ఉంటే బాగుండేదని అనిపించింది. ఇక నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్' అంటే నాకు చాలా ఇష్టం. మంచి ఫీల్ ఉన్న ఈ సినిమా సరిగ్గా ఆడలేదు. అయితే ఆ తరువాత కాలంలో క్లాసిక్ గా మార్కులు కొట్టేసింది. 'నేనింతే' సినిమా కూడా చాలా బాగుంటుంది. కానీ అది కూడా ఆడలేదు. ఆడకపోయినా నా ఫేవరేట్ సినిమాల జాబితాలో ఈ మూడూ ఉంటాయి" అని చెప్పారు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**